కెరటం న్యూస్
( సామాన్యుడి ఆయుధం )
ఆదివారం 07, జనవరి 2024 తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ గుర్తింపు పొందిన మీడియా సంస్థ

### డిప్యూటీ సీఎం భట్టిని కలిసిన
# పోలీస్ కమిషనర్

ఖమ్మం టౌన్, కెరటం న్యూస్

ఖమ్మం జిల్లా పోలీస్ కమిషనర్ గా భాధ్యతలు స్వీకరించిన సునీల్ దత్ శనివారం రాష్ట్ర డిప్యూటీ ముఖ్యమంత్రి, భట్టి విక్రమార్క మల్లుని ఖమ్మం జిల్లా ఎర్రుపాలెం మండలం, బనిగేడ్లపాడులో మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు.



# ప్రతిపక్షాల కలలు నిజం కానివ్వం

- ఆరు గ్యారెంటీలు అమలు చేసి తీరుతాం
- రాష్ట్రాన్ని ఏడు లక్షల కోట్ల అప్పుల్లోకి నెట్టేసిన గత బిఆర్ఎస్ ప్రభుత్వం
- ఉద్యోగులకు ఒకటో తారీకు జీతాలు ఇచ్చిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానిది
- ప్రతి మండలంలో ఇంటర్నేషనల్ స్కూల్ ఏర్పాటు కోసం స్థల సేకరణ చేయాలని ఆదేశాలు
- బనిగండ్లపాడు ప్రజా పాలన కార్యక్రమంలో పాల్గొన్న డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క

మధిర, కెరటం న్యూస్ ప్రతినిధి:

"కాంగ్రెస్ ప్రకటించిన ఆరు గ్యారంటీలు అమలు కాకుంటే బాగుండని ప్రతిపక్షాలు కోరుకుంటున్న కలలను నిజం కానివ్వం. ఎన్ని ఆర్థిక ఇబ్బందులు వచ్చిన అధిగమించి ఆరు గ్యారెంటీలను కచ్చితంగా అమలు చేసి తీరుతామని" డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క స్పష్టం చేశారు. ఖమ్మం జిల్లా మధిర నియోజకవర్గం ఎర్రుపాలెం మండలం బనిగండ్లపాడు గ్రామంలో ప్రజా పాలన అభయహస్తం దరఖాస్తుల స్వీకరణ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా డిప్యూటీ సీఎం హాజరయ్యారు. ప్రభుత్వ కళాశాలలో ఏర్పాటుచేసిన ప్రజా పాలన దరఖాస్తుల స్వీకరణ కౌంటర్‌లను పరిశీలించి దరఖాస్తుదారుల యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు మిగతా 2లో..




## అరు గ్యారంటీల అమలుకు కట్టుబడి ఉన్నాం

3



## మధిర అంటే ప్రాణం..

- మీరు వేసిన ఓటు గర్వపడేలా పనిచేస్తా..
- పౌర సన్మానం కార్యక్రమంలో డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క
- ఘనంగా సత్కరించిన పార్టీ శ్రేణులు, అభిమానులు

2లో..

# మంత్రి పొంగులేటి పాలేరు క్యాంప్ కార్యాలయ ప్రవేశ పూజలు



కూసుమంచి,
కెరటం న్యూస్ ప్రతినిధి:

తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డికి ప్రభుత్వం అధికారికంగా కేటాయించిన కూసుమంచిలోని పాలేరు నియోజక వర్గ క్యాంప్ కార్యాలయ ప్రవేశ పూజలు శనివారం జరిగాయి. మంత్రి పొంగులేటి క్యాంప్ కార్యాలయ ఇన్‌చార్జ్ తుంబూరు దయాకర్ రెడ్డి, ముఖ్య నాయకులు ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. అంతా విజయవంతం మిగతా 3లో..

### రాష్ట్రంలోని సివోఈ కళాశాల ఎంట్రెన్స్‌కి
# నోటిఫికేషన్ విడుదల
### దరఖాస్తుకు జనవరి 15 చివరి తేదీ

ఖమ్మం ఎడ్యుకేషన్, కెరటం న్యూస్:

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేత ప్రతిష్టాత్మకంగా నిర్వహించబడుతున్న తెలంగాణా సాంఘిక సంక్షేమ గురుకుల సొసైటీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ప్రతిభ కళాశాలల్లో 2024 -2025 విద్య సంవత్సరం ప్రవేశం కోసం నోటిఫికేషన్ విడుదలైందని తెలంగాణ సాంఘీక సంక్షేమ గురుకుల ప్రతిభ కళాశాల ఖమ్మం ప్రిన్సిపాల్ మరియు డిసిఓసి హెచ్ జ్యోతి ఒక ప్రకటనలో తెలిపారు. రాష్ట్రంలోని 38 సోషల్ వెల్ఫేర్ ప్రతిభ కళాశాలల్లో ఇంటర్మీడియట్ ప్రథమ సంవత్సరంలో ఎంపీసీ, బైపీసీ, ఎంఈసిఇ, సిఈసి గ్రూపులలో ప్రవేశాల కొరకు అర్హులైన విద్యార్థుల నుంచి ఆన్లైన్ ద్వారా దరఖాస్తులు ఆహ్వానిస్తున్నామని పేర్కొన్నారు. ఈ ప్రతిభా కళాశాలలో ఐఐటి, జేఈఈ, నీట్, ఎంసెట్, సియంఎ క్లాట్ పరీక్షల కొరకు ఉచిత శిక్షణ అందజేస్తామని తెలిపారు. ప్రవేశ ప్రకటన పూర్తి వివరాలు, ఆన్లైన్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.



# ప్రతిపక్షాల కలలు నిజం కానివ్వం



(మొదటిపేజీ తరువాయి..)

చేసిన కార్యక్రమంలో ప్రజలను ఉద్దేశించి ఆయన మాట్లాడారు. "కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి నెల రోజులు కూడా నిండలేదు. ఆరు గ్యారెంటీలు అమలు చేయడంలో ఫెయిల్ అయ్యారని విమర్శిస్తున్నారు. ప్రజల చేత వాతలు పెట్టుకొని అధికారం కోల్పోయిన బిఆర్ఎస్ నాయకుల మాటలు అధికారాన్ని వదిలిపెట్టకుండా ఉండలేక పోతున్నట్టు ఉన్నాయని" ఎద్దేవా చేశారు. కాంగ్రెస్ చెప్పింది చేస్తుందని, గతంలో ఇండ్ల స్థలాలు పంపిణీ చేశామని, ఇందిరమ్మ ఇండ్లు కట్టించామన్నారు. పది సంవత్సరాలు పాలన చేసిన గత బి ఆర్ ఎస్ ప్రభుత్వం ఏ ఒక్కరికి ఇంటి స్థలం ఇవ్వలేదని, డబుల్ బెడ్ రూమ్ కట్టిస్తామని చెప్పి ఇందిరమ్మ ఇల్లు కూడా ఇవ్వలేదని విమర్శించారు.

ఎన్నికల ముందు కాంగ్రెస్ చెప్పినట్టుగా ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి ఈ ప్రభుత్వం ఐదు లక్షల రూపాయలు సాయం చేస్తుందని వెల్లడించారు. రాష్ట్ర ఖజానాను ఖాళీ చేసి, భవిష్యత్తు తరాలను తాకట్టుపెట్టి ఏడు లక్షల కోట్ల రూపాయల అప్పుల్లోకి గత ప్రభుత్వ ఈ రాష్ట్రాన్ని నెట్టివేసిందని ధ్వజమెత్తారు. కొట్లాడి తెచ్చుకున్న తెలంగాణలో బతుకులు మారుతాయని ప్రజలు కలలు కన్నారని,. నీళ్లు, నిధులు, నియామకాలు, ఆత్మగౌరవంతో తలెత్తుకొని బతుకొచ్చని, ఇండ్లు, ఇంటి స్థలాలు వస్తాయని ప్రజలు కన్న కలలను గత బి ఆర్ ఎస్ ప్రభుత్వం కల్లలుగా మార్చిందని మండిపడ్డారు. ధనిక రాష్ట్రాన్ని అప్పుల రాష్ట్రంగా మార్చిన గత బిఆర్ఎస్ ప్రభుత్వ ఆర్థిక అరాచకంపై ప్రజలకు వాస్తవాలు తెలియాలని అసెంబ్లీలో శ్వేత పత్రం విడుదల చేశామని చెప్పారు. ఈ సంవత్సరపు చివరి త్రైమాసిక నిధులను కూడా ఎన్నికలకు ముందే డ్రా చేసి గత బిఆర్ఎస్ పాలకులు దోపిడీ చేశారని మండిపడ్డారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వం రాష్ట్ర ఆర్థిక పరిస్థితిని దివాలా తీయించిన, రాష్ట్ర ఖజానాను ఊడ్చి వేసిన, ఎన్ని ఆర్థిక ఇబ్బందులు ఉన్న వాటిని అధిగమించి ఒకటవ తేదీన ఉద్యోగులకు జీతాలు ఇచ్చిన ఘనత ఈ కాంగ్రెస్ ప్రభుత్వానికి దక్కిందన్నారు. గత ఐదు సంవత్సరాలుగా ఒకటో తారీకు నాడు ఉద్యోగులకు జీతాలు ఇవ్వలేని అసమర్ధత గత బిఆర్ఎస్ ప్రభుత్వానిదని విమర్శించారు. ఎన్ని ఆర్థిక ఇబ్బందులు ఉన్న అధిగమించి సంపద సృష్టిస్తామని, సృష్టించిన సంపదను ప్రజలకు పంచుతామని ఇదే కాంగ్రెస్ మాట, ఇదే కాంగ్రెస్ ప్రభుత్వ ఆచరణ అని వివరించారు. ఈ దేశానికి స్వాతంత్రం తీసుకురావడానికి అఖిల భారత కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావం జరిగిన డిసెంబర్ 28 రోజున 6 గ్యారంటీల అమలుకు దరఖాస్తుల స్వీకరణ కార్యక్రమాన్ని ప్రారంభించామన్నారు.

తెలంగాణలో ఇందిరమ్మ రాజ్యం తెస్తాం ఎన్నికల ముందు ప్రకటించిన ఆరు గ్యారెంటీలు అమలు చేస్తాం సంపద సృష్టిస్తాం సృష్టించిన సంపద ప్రజలకు పంచుతాం. ఇందిరమ్మ రాజ్యంలో సృష్టించిన సంపద దోపిడీ కాకుండా ఆరు గ్యారంటీలు అమలు చేస్తామని చెప్పిన కాంగ్రెస్ మాటలను విశ్వసించి ప్రజలు అద్భుతమైన తీర్పు ఇచ్చారని, ప్రజలు ఇచ్చిన తీర్పుకు అనుగునంగా తమ ప్రభుత్వం పని చేస్తుందని చెప్పారు. కాంగ్రెస్ ప్రభుత్వ ఏర్పడి, అసెంబ్లీలో శాసనసభ్యులు ప్రమాణం స్వీకారం చేసిన గంటలోపే అదే ప్రాంగణంలో మహా లక్ష్మి పథకం ప్రారంభించి తెలంగాణ సమాజంలో సగ భాగం ఉన్న మహిళలకు ఉచిత ఆర్టీసీ బస్సు ప్రయాణ సౌకర్యాన్ని కల్పించిన ఘనత ఈ కాంగ్రెస్ ప్రభుత్వానిదని తెలిపారు. అదేవిధంగా పేదలకు మెరుగైన వైద్యం అందాలని రాజీవ్ ఆరోగ్యశ్రీ సాయాన్ని 10 లక్షల రూపాయలకు పెంచామని వెల్లడించారు. ఆరు గ్యారంటీల అమలుకు కావలసిన బడ్జెట్ ప్రిపరేషన్ కోసమే ప్రజా పాలనలో దరఖాస్తులను స్వీకరిస్తున్నట్లు తెలిపారు. తెలంగాణ యువత కన్నటువంటి కలలను ఆశలను నిజం చేయడానికి స్కిల్ డెవలప్మెంట్ విద్యా వ్యవస్థను అభివృద్ధి చేసి ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పిస్తామని వివరించారు.

" కరెంటు కావాలా?.. కాంగ్రెస్ కావాలా? అన్నటువంటి బిఆర్ఎస్‌కు చెంపపెట్టు లాగా కరెంటు కావాలి. కాంగ్రెస్ కావాలి. అని ప్రజలు తీర్పు ఇచ్చారని" తెలిపారు. 2014 సంవత్సరానికి ముందు ఉన్న ప్రభుత్వాలు భవిష్యత్తు అవసరాలను దృష్టిలో పెట్టుకొని విద్యుత్తు ప్లాంట్లను నిర్మాణం చేయడంతో అవి ప్రొడక్షన్ లోకి వచ్చి గత పది సంవత్సరాలుగా తెలంగాణలో కరెంటు కోతలు లేవని, అది తమ గొప్పతనమే అని గత బిఆర్ ఎస్ ప్రభుత్వం చెప్పుకోవడం సిగ్గుచేటని ఎద్దేవా చేశారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో భద్రాద్రి పవర్ ప్లాంట్ ప్రాజెక్టును అవుట్ డెడ్ టెక్నాలజీతో నిర్మాణం చేసి తెలంగాణ ప్రజలకు గత బిఆర్ఎస్ ప్రభుత్వం భారంగా మార్చిందని అన్నారు.

దామరచర్లలో నిర్మాణం చేస్తున్న యాదాద్రి పవర్ ప్లాంట్ ఇప్పటికీ ప్రారంభం కాలేదని, బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో ప్రారంభించిన రెండు ప్రాజెక్టులు ప్రారంభం కాకుండా కరెంటును అప్పటి పాలకులు ఎక్కడి నుంచి తెచ్చి ఇచ్చారని ప్రశ్నించారు. కరెంటు పై మాయమాటలు చెప్పి రాష్ట్ర ప్రజలను మోసం చేసిందన్నారు.

విద్యుత్తు రంగంపై 1.10 లక్షల కోట్ల రూపాయల అప్పుల భారం గత ప్రభుత్వం మోపినప్పటికీ ఆ ఇబ్బందులను అధిగమిస్తూ రాష్ట్ర ప్రజలకు 24 గంటల పాటు నాణ్యమైన కరెంటు ఇవ్వడానికి కాంగ్రెస్ ప్రభు త్వం సిద్ధంగా ఉందన్నారు. రాష్ట్ర ప్రజల భవిష్యత్తు అవసరాలకు అనుగుణంగా విద్యుత్తు ఉత్పత్తికి ప్రత్యామ్నాయ మార్గాలు అన్వేషిస్తున్నామని వివరించారు. "కాంగ్రెస్ ప్రభుత్వం మనది. ప్రజలందరిది. ఈ ప్రభుత్వంలో మనందరం వాటాదారులం. రెవెన్యూ పై వచ్చే ప్రతి పైసా పెట్టుబడి పెడతాం. ఆదాయం సృష్టిస్తాం. వచ్చిన లాభాలు అందరికీ పంచడమే ఇందిరమ్మ రాజ్యం. ప్రజాపాలన లక్ష్యమని" వివరించారు. ఈ రాష్ట్రాన్ని అత్యంత ప్రగతిశీల ప్రజాస్వామిక రాష్ట్రంగా తీర్చిదిద్దుతామని, విద్యా వైద్యానికి పెద్ద పీట వేస్తామన్నారు. మానవ వనరుల పై పెట్టుబడి పెట్టాలని ప్రతి మండల కేంద్రంలో ఇంటర్నేషనల్ స్కూల్ ఏర్పాటు చేస్తున్నట్లు వెల్లడించారు. ఇంటర్నేషనల్ స్కూల్ ఏర్పాటు కోసం ప్రతి మండల కేంద్రంలో భూములను ఎంపిక చేయాలని రెవెన్యూ అధికారులకు ఆదేశాలు ఇచ్చినట్లు చెప్పారు.

ఇంటర్నేషనల్ స్కూల్‌కు వచ్చే విద్యార్థులకు రవాణా సౌకర్యం కల్పించడంతో పాటు మధ్యాహ్న భోజనం ఏర్పాటు చేస్తామని చెప్పారు. ప్రపంచీకరణలో పెరిగిన పోటీ తత్వానికి అనుగుణంగా తెలంగాణ బిడ్డలు కూడా ఈ పోటీలో నిలబడే విధంగా తీర్చిదిద్దే బాధ్యతను ఈ ప్రభుత్వం తీసుకుంటుందన్నారు. ఎర్రుపాలెం మండలం బనిగండ్లపాడులో శిథిలావస్థకు చేరిన కళాశాల నిర్మాణానికి, గ్రామంలో రెండు కమ్యూనిటీ హాల్స్ నిర్మాణం కోసం నిధులను మంజూరు చేస్తామని వెల్లడించారు. గ్రామంలో ఉన్న పీహెచ్ సి ఆసుపత్రిని మోడల్ ఆసుపత్రిగా తీర్చిదిద్దడానికి కావలసిన సౌకర్యాలు, వైద్య ఆరోగ్య సిబ్బందిని నియామకం చేస్తామని చెప్పారు. మధిర నియోజకవర్గం ప్రజలు కోరుకున్నట్టుగానే ఈ రాష్ట్ర అభివృద్ధి, ప్రయోజనాలు కాపాడడం కోసం పని చేస్తానని హామీ ఇచ్చారు.

### డిప్యూటీ సీఎంకు ఘన స్వాగతం

బనిగండ్లపాడు ప్రజా పాలన కార్యక్రమానికి హాజరైన డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్కకు జిల్లా కలెక్టర్ గౌతం, పోలీస్ కమిషనర్ సునీల్ దత్, డిసిసి అధ్యక్షులు పువ్వాళ దుర్గాప్రసాద్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు సుధాకర్ రెడ్డి తదితర నాయకులు ఘనంగా స్వాగతం పలికారు. కేరళ రాష్ట్రానికి చెందిన కథాకళి కళాకారులు మేల తాళాలు, వాయిద్యాలతో వెల్కమ్ చెప్పడం విశేషం. గ్రామంలోని శ్రీ భక్త ఆంజనేయ స్వామి దేవాలయం శ్రీ వేణుగోపాల స్వామి సన్నిధి దేవాలయంలో భట్టి విక్రమార్క ప్రత్యేక పూజలు చేశారు అక్కడినుంచి ర్యాలీగా ప్రజాపాలన కార్యక్రమానికి ప్రత్యేక వాహనంలో వస్తూ మార్గమధ్యంలో ఉన్న అమరజీవి శీలం సిద్ధారెడ్డి గారి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.

# మధిర అంటే నాకు ప్రాణం..



**మధిర, కెరటం న్యూస్ ప్రతినిధి**

మధిర అంటే నాకు పంచప్రాణాలు... ఎన్ని ఇబ్బందులు ఎదురైనా నియోజకవర్గం అభివృద్ధికి ఓటేసి నన్ను గెలిపించిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు.. 10సంవత్సరాలు అధికారంలో లేకున్నా.. ఎన్ని ఇబ్బందులు ఎదురైనా నాకు తోడుగా ఉన్నా ప్రతి ఒక్కరికి ధన్యవాదములు అని డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క అన్నారు. అసెంబ్లీలో అతి తక్కువ మంది ఎమ్మెల్యే లు నాకు తోడుగా ఉన్నా ప్రజా పోరాటంలో వెనకడుగు వేయలేదని భట్టి విక్రమార్క అన్నారు. శనివారం సాయంత్రం మధిరలో డిప్యూటీ సీఎం కు పౌర సన్మానం కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా భట్టి విక్రమార్క మాట్లాడుతూ.. మీరు ఇచ్చిన ధైర్యంతోనే ముందుకు వెళ్ళాను. మధిర అంటే ప్రాణం నాకు. మీరు వేసిన ఓటు ఉపయోగపడేలా గర్వాంగా పనిచేస్తామని అన్నారు. వ్యవసాయ ఆదారిత ప్రాంతమైన మధిరను అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తానని అన్నారు. ఎన్నో తప్పుడు వాగ్దానాలతో అధికారంలోకి వచ్చి రాష్ట్ర న్ని రూ. 7 లక్షల కోట్ల అప్పులతో కొళ్లగొట్టారని విమర్శించారు. కాంగ్రెస్ హయాంలో 5 లక్షల కోట్ల బడ్జెట్ తో ప్రజలకు అవసరమైన అనేక రకాలైన సౌకర్యాలతో పాటు సంపదను సృష్టించాము. పార్టీలు వేరైనా అందరికి ప్రజా పాలనా అందిచటమే ఇందరమ్మా రాజ్యం లక్ష్యం అన్నారు. కలలు కన్నా తెలంగాణ ప్రజల ఆశయాలను నెరవేర్చటమే ఈ ప్రభుత్వ లక్ష్యం.. 10ఏళ్ళ పాలనలో ఇచ్చిన హామీలు నెరవేర్చలేని బీఆర్ఎస్ కాంగ్రెస్ ప్రభుత్వంపై విమర్శలు చేయటం హాస్యాస్పదం గా ఉందని విమర్శించారు. రాజ్యాంగ స్ఫూర్తితో పాలనా అందిస్తాం. ఈ రాష్ట్ర అభివృద్దే ముఖ్యం. 5 ఏళ్ళు పాలనలో ఇచ్చిన మాట తుచా తప్పకుండా అమల చేస్తాం. కింద స్థాయి వరకు పాలనా అందిచ్చేలా అధికారులు పని చేయాలనీ సూచించామని అన్నారు.





# అరు గ్యారంటీల అమలుకు కట్టుబడి ఉన్నాం









**ఖమ్మం బ్యూరో (మధిర), జనవరి 6, కెరటం న్యూస్**

ఆరు గ్యారంటీల అమలుకు కట్టుబడి ఉన్నామని, మాట ప్రకారం అమలుచేస్తామని రాష్ట్ర ఉపముఖ్య మంత్రి, ఆర్థిక, విద్యుత్ శాఖల మంత్రి మల్లు భట్టి విక్ర మార్క అన్నారు. శనివారం ఉపముఖ్యమంత్రి ఎర్రు పాలెం మండలం, బనిగండ్లపాడు గ్రామంలోని ప్రభుత్వ కళాశాల ఆవరణలో నిర్వహించిన ప్రజాపాలన కార్యక్రమంలో పాల్గొన్నారు. కౌంటర్లలో దరఖాస్తుల స్వీకరణ, ఏ ఏ పథకాల గురించి దరఖాస్తు చేస్తున్నది, దరఖాస్తుల స్వీకరణలో ప్రభుత్వ యంత్రాంగం చర్యలను పరిశీలించారు. అనంతరం ఉపముఖ్యమంత్రి మాట్లాడుతూ, ఈ దేశానికి స్వాతంత్రం తీసుకురా వడానికి అఖిల భారత కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావం జరిగిన డిసెంబర్ 28 రోజున 6 గ్యారంటీల అమలుకు దరఖాస్తుల స్వీకరణ కార్యక్రమాన్ని ప్రారంభించడం జరిగిందన్నారు. తెలంగాణలో ఇందిరమ్మ రాజ్యం తెస్తామని, ఎన్నికల ముందు ప్రకటించిన ఆరు గ్యారెంటీలు అమలు చేస్తామని, సంపద సృష్టిస్తాం, సృష్టిం చిన సంపద ప్రజలకు పంచుతామని ఆయన తెలిపారు. అసెంబ్లీలో శాసనసభ్యులు ప్రమా ణ స్వీకారం చేసిన గంటలోపే అదే ప్రాం గణంలో మహాలక్ష్మి పథకం ప్రారంభించి, తెలంగాణ సమాజంలో సగభాగం ఉన్న మహి ళలకు ఉచిత ఆర్టీసీ బస్సు ప్రయాణ సౌకర్యాన్ని కల్పించామన్నారు. అదేవిధంగా పేదలకు మెరుగైన వైద్యం అందాలని రాజీవ్ ఆరోగ్యశ్రీ సాయాన్ని 10 లక్షల రూపాయలకు పెంచామని ఆయన తెలిపారు. ఆరు గ్యారంటీల అమలుకు కావలసిన బడ్జెట్ ప్రిపరేషన్ కోసమే ప్రజాపాలనలో దరఖాస్తులను స్వీకరిస్తున్నామన్నారు. గతంలో కాంగ్రెస్ ప్రభుత్వమే ఇండ్ల స్థలాలు పంచామని, ఇందిరమ్మ ఇల్లు కట్టించామన్నారు. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి ప్రభుత్వం ఐదు లక్షలు సాయం చేస్తుందన్నారు. ఎన్ని ఆర్థిక ఇబ్బందులు ఉన్న అధిగమిస్తామని, సంపద సృష్టిస్తామని, ప్రజలకు పంచుతామని ఇది ప్రభుత్వ మాట, ఇదే ప్రభుత్వ ఆచరణ అని ఆయన తెలిపారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితుల గురించి ప్రజలకు వాస్తవాలు తెలియాలని అసెంబ్లీలో శ్వేత పత్రం విడుదల చేసి ఆర్థిక పరిస్థితులను చెప్పామని ఆయన అన్నారు. ఈ సంవత్సరపు చివరి త్రైమాసిక నిధులను కూడా ఎన్నికలకు ముందే డ్రా చేసి గత ప్రభుత్వం ఖర్చు పెట్టిందని ఆయన అన్నారు. ఎన్ని ఆర్థిక ఇబ్బందులు ఉన్న, వాటిని అధిగమించి, ఇప్పటికే అందరూ ఉద్యోగులకు జీతాల చెల్లించామన్నారు. తెలంగాణ యువత కన్నటువంటి కలలను, ఆశలను నిజం చేస్తామని, స్కిల్ డెవలప్మెంట్ విద్యా వ్యవస్థను అభివృద్ధి చేస్తామని, ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పిస్తామని ఆయన తెలిపారు. 2014 సంవత్సరానికి ముందు ఉన్న ప్రభుత్వాలు భవిష్యత్తు అవసరాలను దృష్టిలో పెట్టుకొని, విద్యుత్తు ప్లాంట్లను నిర్మాణం చేయడంతో అవి ప్రొడక్షన్ లోకి వచ్చి గత పది సంవత్సరాలుగా తెలంగాణలో కరెంటు కోతలు లేవన్నారు. దామరచర్లలో నిర్మాణం చేస్తున్న యాదాద్రి పవర్ ప్లాంట్ ఇప్పటికీ ప్రారంభం కాలేదని, విద్యుత్తు రంగంపై 1.10 లక్షల కోట్ల రూపాయల అప్పుల భారం గత ప్రభుత్వ మోపినప్పటికీ ఆ ఇబ్బందులను అధిగమిస్తూ రాష్ట్ర ప్రజలకు 24 గంటల పాటు నాణ్యమైన కరెంటు ఇస్తామని తెలిపారు. రాష్ట్ర ప్రజల భవిష్యత్తు అవసరాలకు అనుగుణంగా ప్రత్యామ్నాయ విద్యుత్తు ఉత్పత్తి పై అధ్యాయం చేపట్టామన్నారు. ప్రభుత్వం ప్రజలందరికీ ఈ ప్రభుత్వం ప్రజలందరిదని, మనందరం వాటాదారులమే రెవెన్యూ పై వచ్చే ప్రతి పైసా పెట్టుబడి పెడతామని, ఆదాయం సృష్టిస్తాం వచ్చిన లాభాలు అందరికీ పంచడమే ఇందిరమ్మ రాజ్యం ప్రజాపాలన లక్ష్యంమని తెలిపారు. ఈ రాష్ట్రాన్ని అత్యంత ప్రజాస్వామిక రాష్ట్రంగా తీర్చిదిద్దుతామని, విద్యా, వైద్యానికి పెద్ద పీట వేస్తామని, మానవ వనరుల పై పెట్టుబడి పెట్టాలని, ప్రతి మండల కేంద్రంలో ఇంటర్నేషనల్ ఇంగ్లీష్ స్కూల్ ఏర్పాటు చేస్తున్నామన్నారు. ఇంటర్నేషనల్ స్కూల్ ఏర్పాటు కోసం ప్రతి మండల కేంద్రంలో భూములను ఎంపిక చేయాలని రెవెన్యూ అధికారులకు ఆదేశాలు ఇవ్వడం జరిగిందన్నారు. ఇంటర్నేషనల్ స్కూల్ కు వచ్చే విద్యార్థులకు రవాణా సౌకర్యం, మధ్యాహ్న భోజనం ఏర్పాటు చేస్తామన్నారు. ప్రపంచీకరణలో పెరిగిన పోటీ తత్వానికి అనుగుణంగా తెలంగాణ బిడ్డలు కూడా ఈ పోటీలో నిలబడే విధంగా తీర్చిదిద్దుతామన్నారు. ఎర్రుపాలెం మండలం బనిగండ్లపాడు గ్రామంలో శిథిలావస్థకు చేరిన కళాశాల నిర్మాణానికి, గ్రామంలో రెండు కమ్యూనిటీ హాల్స్ నిర్మాణం కోసం నిధులను మంజూరు చేస్తామన్నారు. గ్రామంలో ఉన్న పీహెచ్సి ఆసుపత్రిని మోడల్ ఆసుపత్రిగా తీర్చిదిద్దడానికి కావలసిన సౌకర్యాలు, సిబ్బందిని నియమిస్తామన్నారు మధిర నియోజకవర్గం ప్రజలు కోరుకున్నట్టుగానే ఈ రాష్ట్ర అభివృద్ధి, ప్రయోజనాలు కాపాడడం కోసం పని చేస్తానని ఉపముఖ్యమంత్రి తెలిపారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్ వి పి. గౌతమ్ మాట్లాడుతూ, జిల్లాలో ప్రజాపాలన దరఖాస్తుల స్వీకరణకు శనివారం ఆఖరీ రోజని తెలిపారు. ఇప్పటి వరకు, జిల్లా వ్యాప్తంగా 3.90 లక్షల దరఖాస్తులు స్వీకరించామన్నారు. ప్రతి కుటుంబానికి రెండు, మూడు రోజుల ముందుగానే దరఖాస్తులు పూర్తి ఉచితంగా అందజేశామన్నారు. ప్రతి 100 కుటుంబాలకు ఒక కౌంటర్ ఏర్పాటుచేసి, ఎక్కడ ఎలాంటి అసౌకర్యం కలగకుండా చర్యలు చేపట్టినట్లు తెలిపారు. శుక్రవారం నుండి దరఖాస్తుల డాటా ప్రజాపాలన పోర్టల్ లో నమోదు చేస్తున్నట్లు, ఇప్పటికే 20 వేల దరఖాస్తుల డాటా నమోదు చేసినట్లు ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో పోలీస్ కమీషనర్ సునీల్ దత్, జెడ్పి సిఇఓ అప్పారావు, డిఆర్డీవో విద్యాచందన, జిల్లా పశుసంవర్ధక అధికారి వేణు మనోహర్, జిల్లా పంచాయతీ అధికారి హరికిషన్, ఎర్రుపాలెం ఎంపిపి శిరీష, స్థానిక సర్పంచ్ పుల్లారెడ్డి, అధికారులు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## మంత్రి పొంగులేటి పాలేరు క్యాంప్ కార్యాలయ ప్రవేశ పూజలు

(మొదటి పేజీ తరువాయి..)

కావాలని ఈ సందర్భంగా వారు మొక్కుకున్నారు. అనంతరం రిబ్బన్ కట్ చేసి కార్యాలయంలోకి ప్రవేశించారు. మంత్రి పొంగులేటి నేతృత్వంలో ప్రజలందరికీ సుపరిపాలన అందించేలా.. ఈ కార్యాలయం ఎంతో ఉపయోగపడుతుందని దయాకర్ రెడ్డి ఆకాంక్షించారు. పాలేరు నియోజక వర్గంతో పాటు ఇతర నియోజక వర్గాలకు చెందిన కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ రాష్ట్ర నాయకురాలు మద్దినేని బేబీ స్వర్ణకుమారి, నాయకులు రామసహాయం నరేష్ రెడ్డి, ముదిరెడ్డి నిరంజన్ రెడ్డి , చావా శివ రామకృష్ణ, నేలకొండపల్లి ఎంపీపీ వజ్జా రమ్య, తిరుమలాయపాలెం ఎంపీపీ బోడ మంగీలాల్, కూసుమంచి మండల కాంగ్రెస్ అధ్యక్షుడు మట్టే గురవయ్య, ఖమ్మం రూరల్ మండల కాంగ్రెస్ అధ్యక్షుడు కళ్లెం వెంకట్ రెడ్డి, మద్ది వీరా రెడ్డి, బైరు హరినాథ్ బాబు, సర్పంచ్ లు గోనె భుజంగ రెడ్డి, శివా రెడ్డి, కె.వి. చారి, మద్ది కిషోర్ రెడ్డి , అజ్మీరా అశోక్ నాయక్ , కొప్పుల చంద్ర శేఖర్, సుదాగని ఉపేందర్, మాజీ ఎంపీపీలు రామసహాయం వెంకటరెడ్డి, జూకూరి గోపాల్ రావు, కొంగర జ్యోతిర్మయి, ఉమ్మినేని కృష్ణ, యడవల్లి ముత్తయ్య, బజ్జూరి వెంకట్ రెడ్డి, పెండ్ర అంజయ్య, హఫీజుద్దీన్, యడవల్లి రాంరెడ్డి , బారి వీరభద్రం, మదాసు ఉపేందర్, ఇందుర్తి వెంకట్ రెడ్డి , లెనిన్ , సర్పంచ్ ఖాదర్ బాబా, నెల్లూరి భద్రయ్య, కొడాలి గోవింద రావు, శాఖమూరి రమేష్, కుక్కల హనుమంత రావు, వెన్నపూసల సీతా రాములు, మామిడి వెంకన్న తదితరులు పాల్గొన్నారు.





## టీఎస్‌యుటిఎఫ్ క్యాలెండర్ ఆవిష్కరణ

- ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి ఉపాధ్యాయులంతా కృషి చేయాలి
- మండల విద్యాశాఖ అధికారి బి.రాములు

**నేలకొండపల్లి, కెరటం న్యూస్ ప్రతినిధి**

టీఎస్ యుటిఎఫ్ ఆధ్వర్యంలో ముద్రించిన 2024 నూతన సంవత్సర క్యాలెండర్ను శనివారం స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాల నందు మండల విద్యాశాఖ అధికారి బి రాములు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యూటీఎఫ్ నూతన క్యాలెండర్ అత్యంత ఆకర్షణయంగా ఉందని ఉపాధ్యాయులకు ఉపయోగకరంగా ఉంటుందన్నారు. టీఎస్ యుటిఎఫ్ తరపున క్యాలెండర్ ను ముద్రించడం అభినందనీయమన్నారు. ఉపాధ్యాయులంతా ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి ఐక్యంగా అంకితమై పని చేయాలన్నారు. క్యాలెండర్ ఆవిష్కరణలో టీఎస్ యుటిఎఫ్ మండల అధ్యక్షులు ఎస్కే నవాబ్ సాహెబ్, ప్రధాన కార్యదర్శి ఏ. గోవిందరావు, మండల బాధ్యులు టి.గురవయ్య, ఉపాధ్యాయులు శ్రీనివాసరావు, అజయ్, కోటేశ్వరరావు, సత్యనారాయణ, కవిత, రాజ్యలక్ష్మి, మంగమ్మ, పార్వతి, శ్రీదేవి, ఫణి, రాజకుమారి, ఇతర ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# జీనియస్ సీజన్-3ని జయప్రదం చేయండి

## పల్లెప్రపంచం ఫౌండేషన్ అధ్యక్షులు పల్లా కొండలరావు

**బోనకల్, కెరటం న్యూస్ ప్రతినిధి**

సంక్రాంతి సందర్భంగా మండల పరిధిలోని చొప్పకట్లపాలెం గ్రామంలో జరిగే జీనియస్ సీజన్ – 3 ని జయప్రదం చేయాలని పల్లెప్రపంచం ఫౌండేషన్ అధ్యక్షులు పల్లా కొండలరావు విజ్ఞప్తి చేశారు. శనివారం బోనకల్ లో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ జీనియస్ షో వివరాలు తెలిపారు. జీనియస్ సీజన్ 3 లో పాల్గొనేందుకు తెలుగు ప్రజలందరూ అర్హులే అన్నారు. రు.100 ఎంట్రీ ఫీజు చెల్లించి ఫోటో, పేరు, అడ్రస్, మొబైల్ నంబర్ వివరాలతో జనవరి 11 వ తేదీ సాయంత్రం 5గంటలలోపు పేరు నమోదు చేసుకోవాలి. వివరాలకు 9866925937 నెంబర్ ద్వారా సంప్రదించవచ్చు. జనవరి 12 న మొదటి భాగం వ్రాత పరీక్ష ఉంటుంది. ఇందులో పది మల్టిపుల్ చాయిస్ ప్రశ్నలు 10 మార్కులకు, పది డైరెక్ట్ ప్రశ్నలు ఒక్క పదంతో సమాధానం వ్రాసేవి 10 మార్కులకు, ఒక్క ఐదు మార్కుల ప్రశ్న ఉంటుంది. ఇందులో మార్కుల ఆధారంగా టాప్ గా నిలిచిన 10 మందికి రెండవ భాగం ఐదు రౌండ్లతో ట్యాలెంట్ షో ఉంటుంది. వీరు 13,14 తేదీల్లో పిలిచినప్పుడు షోలో పాల్గొనేందుకు అందుబాటులో ఉండాలి. మొదటి రౌండ్ 'పోరాడితే పోయేదేమీ లేదు అజ్ఞానం తప్ప' లో ఐదు ప్రశ్నలకు డైరెక్ట్ గా సమాధానం చెప్పాలి. ప్రతి సరైన సమాధానంకు



రెండు మార్కులు లభిస్తాయి. రెండో రౌండ్ 'తొందరపడకు సుందర వదనా!' లో ఐదు మల్టిపుల్ చాయిస్ ప్రశ్నలు ఉంటాయి. అటెంప్ట్ చేసిన ప్రశ్నకు సరైన సమాధానం ఇస్తే రెండు మార్కులు, తప్పు సమాధానానికి మైనస్ రెండు మార్కులు, క్విట్ అయితే సున్న మార్కులు లభిస్తాయి. మూడో రౌండ్ 'యూ ఆర్ ది స్పీకర్ ' లో 'వ్యవసాయం పండుగలా మారాలంటే ఎవరు ఏం చేయాలి?' అనే అంశంపై పది నిమిషాలలోపు ఉపన్యాసం చెప్పాలి. గరిష్టంగా పది మార్కులు లభిస్తాయి. నాలుగో రౌండ్ 'చిత్రం భళారే విచిత్రం ' లో మీకిచ్చిన చిత్రాన్ని ఐదు నిమిషాలు పరిశీలించాక అడిగిన ప్రశ్నలకు సమాధానం చెప్పాలి. గరిష్టంగా పది మార్కులు లభిస్తాయి. ఐదో రౌండ్ ' సినిమా చూపిస్త మామ ' లో ఐదు తెలుగు సినిమా క్లిప్పింగ్స్ చూసి అడిగిన ప్రశ్నలకు సమాధానం చెప్పాలి. ప్రతి సరైన సమాధానంకు రెండు మార్కులు లభిస్తాయి. ఐదు రౌండ్లలో సాధించిన మార్కుల ఆధారంగా టాప్ 3 విజేతలకు ప్రథమ బహుమతి రు.10వేలు, ద్వితీయ బహుమతి రు.5వేలు, తృతీయ బహుమతి రు.2వేలు తో పాటు సర్టిఫికెట్ లను జనవరి 14 న జరిగే బహుమతి ప్రధాన సభలో ఇవ్వడం జరుగుతుంది. గ్రామ స్థాయిలో ముగ్గులు, పాటలు, డిబేట్ పోటీలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అభ్యర్థులు భారత రాజ్యాంగం, సైన్స్ అండ్ టెక్నాలజీ, నదులు – ప్రాజెక్టులు, పుస్తకాలు –రచయితలు, దేశాలు –రాజధానులు, ప్రదేశాలు –మారుపేర్లు, సినిమా, క్రీడలు, ఆవిష్కరణలు, ప్రముఖులు – బిరుదులు అనే టాపిక్స్ ప్రిపేర్ కావాలని తెలిపారు. ఈ విలేఖరుల సమావేశంలో పల్లెప్రపంచం ఫౌండేషన్ కార్యదర్శి బోయినపల్లి అంజయ్య, కోశాధికారి కొండేటి అప్పారావు, రచ్చ మధు, మార్కపుడి బ్రహ్మం లు పాల్గొన్నారు.



## వంకాయలపాటి రంగయ్య ట్రస్ట్ సేవలు మరువలేనివి..

### – కోయచెలక గ్రామ సర్పంచ్ హరిప్రసాద్..

**రఘునాథ పాలెం, కెరటం న్యూస్ ప్రతినిధి**

గత కొన్నేళ్లుగా పదవ తరగతి విద్యార్థులకు అల్పాహారం అందిస్తూ వారికి సహకరిస్తున్న వంకాయలపాటి రంగయ్య మెమోరియల్ ట్రస్ట్ సేవలు మరువలేనివని కోయచెలక గ్రామ సర్పంచ్ హరి ప్రసాద్ అన్నారు. కోయచలక ఉన్నత పాఠశాలలో పదవ తరగతి విద్యార్థులకు అల్పాహార పంపిణీ కార్యక్రమం ప్రారంభించారు. ఈ అల్పాహారం దాతలు వంకాయలపాటి రంగయ్య మెమోరియల్ ట్రస్ట్ ఖమ్మం వారిచే పదో తరగతి విద్యార్థులకు ప్రతి సంవత్సరం అల్పాహారం అందిస్తున్నారు. ఈ సంవత్సరం కూడా పదవ తరగతి విద్యార్థులకు అల్పాహారం అందించడం కోసం రూ. 20 వేల రూపాయలని పాఠశాలకు అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ హరిప్రసాద్, పాఠశాల ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు. అల్పాహారం అందించిన వంకాయలపాటి రంగయ్య కుమారులు సురేష్, కిరణ్ కి గ్రామ పెద్దలు ఉపాధ్యాయ సిబ్బంది విద్యార్థులు ధన్యవాదాలు తెలిపారు.



## అరు గ్యారంటీల అమలుకే ప్రజాపాలన

**రఘునాథ పాలెం, కెరటం న్యూస్**

ఆర్ గ్యారంటీల అమలు కోసమే ప్రజా పాలన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నా మనీ పలువురు ప్రజా ప్రతినిధులు అభిప్రాయపడ్డారు. వేపకుంట్ల గ్రామంలో శనివారం ప్రజా పాలన కార్య క్రమం జరిగింది. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో గ్రామస్తులకు ప్రజాపాలనకు సంబంధించి లబ్ధిదారులకు దరఖాస్తులు నింపడం తదితర విషయాలలో వారికి సహకరించారు. ప్రధానంగా దరఖాస్తులు నింపు లేని వారికి ఈ కార్య క్రమంలో పాల్గొనే వారి ధరకాస్తు లు అందరికీ రాసి ఇవ్వడం జరిగినది. ఈ కార్యక్రమంలో బండి నాగేశ్వర్ రావు మాజీ సర్పంచ్ వేప కుంట్ల అరివి కట్ల సుదీర్, ప్రేమ కుమార్, చల్లగుండ్ల శ్రీను, రామయ్య, కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



## అభయ హస్తం ప్రజాపాలన సద్వినియోగం చేసుకోండి

- మున్సిపల్ చైర్ పర్సన్ మొండితోక లత

**మధిర, కెరటం న్యూస్ ప్రతినిధి**

శనివారం మధిర మున్సిపాలిటీ పరిధిలోని 7వ వార్డ్లో లైబ్రరీ నందు వార్డ్ కౌన్సిలర్ మేడికొండ కళ్యాణి గారి ఆధ్వర్యంలో ప్రజాపాలన కార్యక్రమమును ప్రారంభించిన మధిర మున్సిపల్ చైర్పర్సన్ మొండితోక లత ఈ సందర్భంగా మాట్లాడుతూ మహాలక్ష్మి, రైతు భరోసా, ఇందిరమ్మ ఇల్లు, గృహజ్యోతి, చేయూత ఐదు గ్యారెంటీ పథకాలకి సంబంధించి అర్హులైన పేదల నుండి ఒకే దరఖాస్తు ద్వారా దరఖాస్తులు స్వీకరించడం జరుగుతుంది, కావున 7 వ వార్డు ప్రజలు ఈ కా ర్య క్ర మ ం మ ు న ు సద్వినియోగం చేసుకోగలరని తెలియజేస్తున్నాము. ఈ కార్యక్రమంలో మునిసిపల్ కమీషనర్ రమాదేవి గారు, రాము గారు, టౌన్ ప్లానింగ్ అధికారి రమేష్ గారు,వార్డ్ ఆఫీసర్స్, మునిసిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.





## అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందుతాయి

- గ్రామ సర్పంచ్ కోట విజయశాంతి వెంకట కృష్ణ

**మధిర, కెరటం న్యూస్ ప్రతినిధి**

కాంగ్రెస్ ప్రభుత్వంలో అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందుతాయని గ్రామ సర్పంచ్ కోట విజయశాంతి వెంకట కృష్ణ అన్నారు. శనివారం దెందుకూరు గ్రామం లో కొనసాగుతున్న ప్రజా పాలన గ్రామ సభను వారు ప్రారంభించారు ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ కోట విజయశాంతి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలందరిదీ అన్నారు. ఒకే ఒక్క దరఖాస్తు ద్వారా అన్ని సంక్షేమ పథకాలకు దరఖాస్తు చేసుకోవచ్చని ఆయన వెల్లడించారు. ప్రభుత్వ అందించే ఐదు గ్యారంటీ పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికి అందుతాయిఅని వారు అన్నారు. ఈకార్యక్రమంలో. మధిర తాసిల్దార్ వెంకటేశ్వర్లు గారు గ్రామ కార్యదర్శి ఐలూరి నరేందర్ రెడ్డి మరియుమండల. కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సూరంశెట్టి కిషోర్ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు చావా వేణు మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు ధారా బాలరాజు నిడమానూరి వంశీ గ్రామ శాఖ వూట్ల రాంబాబు గ్రామ స్థాయి అధికారులు గ్రామ పెద్దలు గ్రామ ప్రజలు పంచాయతీ సిబ్బంది మరియు వివిధ హెూదాలో ఉన్న నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

# మిర్చి ధర తగ్గింపుపై చర్యలు తీసుకోండి

## – తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం డిమాండ్

ఖమ్మం టౌన్, కెరటం న్యూస్

ఖమ్మం మార్కెట్లో మిర్చి ధర తగ్గింపుకు బాధ్యులైన వారిపై చర్యలు తీసుకుని రైతులను ఆదుకోవాలని తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు దొండపాటి రమేష్, కొండపర్తి గోవిందరావు డిమాండ్ చేశారు. నిన్న మొన్నటి వరకు రూ.24వేలు అమ్మినా మిర్చి క్వింటా ఒక్కింటికి ఒక్కసారిగా నాలుగు వేలు తగ్గించారని అధికారులు, వ్యాపారులు కుమ్మక్కు కావడం వల్లే రైతులకు నష్టం జరిగిందని వారు ఆరోపించారు. ఈ మేరకు శనివారం ఒక పత్రికా ప్రకటన విడుదల చేశారు. ఈ ఏడాది వర్షాభావ పరిస్థితుల నేపథ్యంలో తెగుళ్లు రావడంతో క్రిమి సంహారక మందుల వాడకం పెరిగి పెట్టుబడి పెరిగిందని వారు తెలిపారు. సాగునీటి సమస్య తీవ్రతరమైందని కిలోమీటర్ల కొద్ది పైపులైన్లు వేసి మిర్చి పండించారని ఇటువంటి సమయంలో ధర తగ్గించడం సబబు కాదన్నారు. ఖమ్మం వ్యవసాయ మార్కెట్లో ధర తగ్గిలపు కోసం జరుగుతున్న కుట్రలను, కుమ్మక్కులపై వ్యవసాయ శాఖ మంతి తుమ్మల నాగేశ్వరరావు, ఉన్నతాధికారులు సమీక్ష చేసి గిట్టుబాటు ధర లభించేలా చర్యలు తీసుకోవాలని దొండపాటి రమేష్, గోవిందరావులు కోరారు.



# జర్నలిస్టుకు ఆర్థిక సాయం అందించిన పిఎస్ఆర్ ట్రస్టు

ఖమ్మం టౌన్, కెరటం న్యూస్

తీవ్ర అనారోగ్యంతో బాధపడుతున్న జర్నలిస్టుకు ఆర్థిక సాయం అందించి పరిశ సీతారత్నం చారిటబుల్ ట్రస్టు ఆపద సమయంలో అండగా నిలిచింది. ముదిగొండకు చెందిన సీనియర్ జర్నలిస్టు ఉప్పు కోటేశ్వరరావు తీవ్ర అనారోగ్యంతో ఆసుపత్రి పాలయ్యాడు. ఆర్థిక పరిస్థితులు ఇబ్బందికరంగా మారడంతో పరిశ సీతారత్నం చారిటబుల్ ట్రస్టు వ్యవస్థాపక అధ్యక్షులు పరిశ పుల్లయ్య ఉప్పు కోటేశ్వరరావుకు ఆర్థిక సహాయంగా రూ. 16 వేల చెక్కును అందజేశారు. జర్నలిస్టులు సమాజహితం కోసం పని చేస్తున్నారని అటువంటి వారు ఇబ్బందికర పరిస్థితుల్లో ఉన్నప్పుడు ఆదుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత అన్నారు. ప్రజలను చైతన్యం పరిచే క్రమంలో పని ఒత్తిడికి గురై అనారోగ్యం పాలవుతున్నారని పుల్లయ్య తెలిపారు. జర్నలిస్టుకు ఆర్థిక సాయం అందించిన పరిశ సీతారత్నం ట్రస్టు అధ్యక్షులు పరిశ పుల్లయ్యకు జర్నలిస్టులు కృతజ్ఞతలు తెలిపారు.





# దుర్గ విరించి మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ ఉచిత మెడికల్ క్యాంప్‌కి విశేష స్పందన

ఖమ్మం టౌన్, కెరటం న్యూస్ ప్రతినిధి

శనివారం స్థానిక, లెనిన్ నగర్‌లో గల దుర్గ విరించి మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ తృతీయ వార్షికోత్సవం సందర్బంగా స్పెషలిస్ట్ డాక్టర్ల పర్యవేక్షణ లో ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ సందర్బంగా ఏర్పాటు చేసిన కార్యక్రమం లో డాక్టర్ గుదిగొండ కిరణ్ కుమార్ మాట్లాడుతూ దుర్గ విరించి మల్టీ స్పెషాలిటీ తృతీయ వార్షికోత్సవం సందర్బంగా లెనిన్ నగర్ లో గల హాస్పిటల్ లో వైద్య శిబిరాన్ని నిర్వహించినట్లు తెలిపారు. ఈరోజు వైద్య శిబిరానికి విశేష స్పందన లభించినట్లు తెలిపారు. దీంతో పాటు మెడికల్ క్యాంపు కి హాజరు అయిన వారికి వివిధ రకలైన వ్యాధులతో అనేక ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. వారిలో ప్రతి ఒక్కరికి బీపీ, షుగర్, ఈసీజీ, గుండె సబంధిత పరీక్షలు, అన్ని రకాల వైద్య సేవలు అతి తక్కువ ఖర్చు తో అందజేశామని చెప్పారు. దాదాపు వంద మందికి పరీక్షలు అందించడంతో పాటు అవసరమైన అన్ని పరీక్షలు చేశామని వివరించారు. .కొత్త సంవత్సరంలో జిల్లా ప్రజలందరూ ఆయురారోగ్యాలతో, సుఖ సంతోషాలతో ఉండాలని కోరుకుంటున్నట్లు తెలిపారు. వ్యాధులు, వైరస్ ల బారీనపడకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ఆరోగ్యం కోసం జాగ్రత్త లు తీసుకోవాలన్నారు. ప్రజలకు ప్రతి సంవత్సరం హాస్పిటల్ వార్షికోత్సవం సందర్భంగా మెడికల్ క్యాంపు ఏర్పాటు చేస్తామని తెలిపారు. ప్రతి ఒక్కరూ ఆరోగ్యంపై అవగాహన కలిగి ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో హాస్పిటల్ చైర్మన్ దేవీ కిరణ్, న్యూరో సర్జన్ డాక్టర్ జగదీశ్, ఎండీ డాక్టర్ కృష్ణ సాగర్ రెడ్డి, జనరల్ సర్జన్ డాక్టర్ కార్తీక్, సిబ్బంది పాల్గొన్నారు.



# ఉచిత మెడికల్ క్యాంపుల నిర్వహణ కూడా ప్రజా ఉద్యమాలే

## నగర ప్రముఖులు మన్నేపల్లి సంజయ్

ఖమ్మం టౌన్, కెరటం న్యూస్

ప్రతి నెలా తప్పకుండా గత ఆరు సంవత్సరాలుగా నిర్వహిస్తున్న మెడికల్ క్యాంపు జిల్లా వ్యాప్తంగా పేదలకు, మధ్యతరగతి ప్రజలకు ఉపయోగపడే విధంగా అందుబాటులో వుందని, ఉచిత మెడికల్ క్యాంపులు నిర్వహణ కూడా ప్రజా ఉద్యమాలు లాంటివి అని నగర ప్రముఖులు మన్నేపల్లి సంజయ్ తెలిపారు. శనివారం మంచికంటి భవన్ లో సీపీఎం పార్టీ ఖమ్మం టూ టౌన్ కమిటీ, బోడేపూడి విజ్ఞాన కేంద్రం ( బీవీకే) ఆధ్వర్యంలో బిపి, షుగర్ , ఫిట్స్ మెడికల్ క్యాంపు విజయవంతంగా జరిగింది. ఈ సందర్భంగా ముఖ్యఅతిథిగా హాజరైన సంజయ్ మాట్లాడుతూ మనిషి జీవితంలో ఆరోగ్యం కాపాడుకోవడం ఒక ముఖ్యమైన బాధ్యత అని, నేటి నాగరిక సమాజంలో ఫాస్ట్ ఫుడ్ ఫలితంగా తక్కువ వయసులోనే బిపి షుగర్ తదితర అనారోగ్య సమస్యలు మనిషిని చుట్టుముట్టి తున్నాయి అని ఆందోళన వ్యక్తం చేశారు. అనారోగ్యం బారిన పడకుండా తగు చర్యలు తీసుకోవాల్సిన వుందని పేర్కొన్నారు. మనిషి కి చదువు, ఆరోగ్యం వుండటం ద్వారా మంచి సమాజం ఏర్పడుతుంది అని తెలిపారు. మెడికల్ క్యాంపులో మరింతగా రానున్న కాలంలో మరింతగా వైద్య సేవలు అందించడం కోసం ప్రయత్నాలు చేయాలని, ఈ ఉచిత క్యాంపు నిర్వహణకు తమ సంస్థల నుంచి హార్దిక సహకారం అందిస్తామని సంజయ్ హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా బిపి, షుగర్, ఫిట్స్ కంటి పరిక్షలు, చెవి ముక్కు గొంతు పరిక్షలు పరిక్షలు ఉచితంగా నిర్వహించారు. అనంతరం బిపి, షుగర్, ఫిట్స్ కు నెలకు సరిపడా మందులు అందించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు వై విక్రమ్, పలు ప్రముఖ డాక్టర్లు సి భారవి, పి.సుబ్బారావు , జెట్ల రంగారావు బోడేపూడి విజ్ఞాన కేంద్రం నాయకులు వై.శ్రీనివాసరావు, బోడపట్ల సుదర్శన్, శివ నారయణ రామారావు, పి వాసు, అఫ్జల్, వాసిరెడ్డి వీరభద్రం , అరుణా, పి.నాగేశ్వరరావు పాల్గొన్నారు.






# ప్రజా పాలన కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోండి

## కాంగ్రెస్ మండల అధ్యక్షులు సూరం శెట్టి కిషోర్

మధిర, కెరటం న్యూస్ ప్రతినిధి

తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఆరు గ్యారెంటీలను ప్రవేశపెట్టి వాటి అమలకు ప్రజా పాలన కార్యక్రమాన్ని చేపట్టడం జరిగింది ఈ సందర్భంగా ఈరోజు సిరిపురం, దెందుకూరులో జరుగుతున్న ప్రజాపాలన కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు సూరం శెట్టి కిషోర్, సర్పంచ్ కోట విజయ శాంతి, సొసైటీ అద్యక్షులు కోట వెంకటకృష్ణ, బ్లాక్ కాంగ్రెస్ అద్యక్షులు చావా వేణు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజాపాలన కార్యక్రమాన్ని ప్రజల సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. వారి వెంట కాంగ్రెస్ నాయకులు కర్నాటి రామారావు, చిదిరాల వెంకటేశ్వరరావు, వేమిరెడ్డి లక్ష్మారెడ్డి, నిడమానూరి వంశీ, ఎస్సీ సెల్ అధ్యక్షులు ధారా బాలరాజు, బీసీ సెల్ అధ్యక్షులు బుచ్చిరాం, కిసాన్ సెల్ అధ్యక్షులు దుంపా వెంకటేశ్వరరెడ్డి, వూట్ల రాంబాబు, వనమా పిచ్చయ్య, అల్లాడి గోపాలరావు, కోట దేవిడ్, పగిడిపల్లి రమణ తదితరులు పాల్గొన్నారు.